హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫొంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాల-లో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  – పిల్లల వయస్సు
  – బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  – క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  – ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  – యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము . . . . . . . . . . . . . . . 1
2. సమూయేలును దేవుడు పిలుచుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 3

## అధ్యాయము 1: Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము

ఈ భాగము దాదాపు ఆరు వందల సంవత్సరముల కాలాన్ని గురించి వ్రాయబడింది. ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశమైన కనాను లో ప్రవేశించిన క్రీస్తు పూర్వము 1400 నుండి సమూయేలు న్యాయాధిపతిగా నియమించబడిన క్రీ.పూ. 1100 వరకు ఈ పాఠాలలో వివరించబడింది.

మొదటి భాగములో యెహోషువ కనాను దేశమును స్వాధీనం చేసుకున్న విషయాలు వ్రాయబడ్డాయి. యెహోషువ ఐగుప్తు చెరలో జన్మించాడు. మోషేకు పరిచారకుడుగా శిక్షణ పొందాడు. ఇశ్రాయేలీయులను వాగ్దాన భూమికి నడిపిస్తున్న మోషేకు వారసుడిగా దేవుడు యెహోషువను నియమించాడు.

యెహోషువ క్రీస్తుకు మాదిరిగా ఉన్నాడు. గ్రీకు భాషలో యేసు అనే పేరుకు రక్షకుడు అని అర్థము. యెహోషువ అనే పేరుకు కూడా అదే అర్థం ఉంది. యెహోషువ ప్రభువును కుటుంబంతో కలిసి సేవించాలని నిర్ణయించుకున్నాడు. చివరి వరకు ప్రభువు పట్ల విశ్వాసము, నమ్మకము, ధైర్యంతో జీవించాడు. విశ్వాసముతో కనాను దేశమును జయించి దేవుని ప్రజలను వాగ్దాన భూమికి నడిపించాడు. రాహాబు కిటికీ ద్వారమునకు కట్టిన ఎర్రని దారము ఆమెను ఆమె కుటుంబాన్ని రక్షించినట్లు యేసు ప్రభువు రక్తము మానవజాతిని వారి పాపములనుండి రక్షించగలదు . యెహోషువ చనిపోవడానికి ముందు ప్రభువును వెంబడించకపోతే కలిగే పరిణామాలు గురించి వారికి వివరించాడు.

దాదాపు 350 సంవత్సరముల పాటు నడిపించిన న్యాయాధిపతులను గురించి తరువాత భాగములో వ్రాయబడింది. న్యాయాధిపతి అంటే విమోచించు వాడు లేదా రక్షించువాడు అని అర్థము. న్యాయాధిపతులు తమ ప్రజలను రక్షించే వారు గనుక క్రీస్తుకు గుర్తుగా ఉన్నారు. సమూయేలు ఇశ్రాయేలీయుల చివరి న్యాయాధిపతి. సమూయేలు ఇశ్రాయేలీయులకు యాజకుడు,ప్రవక్తగా కూడా ఉన్నాడు.

యెహోషువ, మిగిలిన నాయకులు మరణించిన తర్వాత ఇశ్రాయేలీయులు దేవుని విషయములలో వెనుకబడి పోవడం మొదలైంది. వారు తమకు ఇష్టం వచ్చినట్లు జీవించటం మొదలు పెట్టారు అని బైబిల్ గ్రంథం చెబుతుంది. వారు ప్రభువును నిర్లక్ష్య పెట్టి, తాము నివసించే ప్రాంతపు జనుల దేవతలను ఆరాధించటం మొదలు పెట్టారు.ప్రభువు వారి చర్యల వలన కోపముతో నిండినవాడై శత్రువులు వారి మీదికి వచ్చునట్లు చేసాడు. వారి శ్రమలలో, కష్టాలలో దుఃఖముతో మొర పెట్టినప్పుడు వారిని రక్షించడానికి దేవుడు న్యాయాధిపతులను పంపించేవాడు. ఆ సమయములో వారు కొన్ని రోజులు దేవునికి ఇష్టమైన వారుగా జీవించేవారు గాని తిరిగి దేవునికి దూరమైపోయేవారు. వారు పాపముతో జీవిస్తున్నప్పటికి, దేవుడు వారిని ఎంతో దయతో కాపాడాడు.

సమూయేలు న్యాయాధిపతిగా ఉన్నప్పుడు తమను పరి పాలించడానికి ఒక రాజు కావాలి అని ఇశ్రాయేలీయులు అడిగారు. అది దేవుని దృష్టికి ఇష్టముగా లేనప్పటికి, వారి కోరికను తీర్చాడు .

ఈ పాఠాలు మనకు ఎన్నో దేవుని ఆజ్ఞలను వివరిస్తాయి. 2,4,9,10 పాఠాలలో దేవుడు ఎటువంటివాడు. అనే విషయాన్ని చూడవచ్చు. ఆయన ఎంత శక్తి మంతుడు అని గ్రహించవచ్చు. దేవుడు ఎంతో దయ కలిగి న్యాయాధిపతుల ద్వారా ఇశ్రాయేలీయులను కాపాడటం 3.4,8-12 పాఠాలలో చూడవచ్చు. ప్రభువు ఎంతో దయను, శక్తిని వారికి కనపరచినప్పటికీ మానవ హృద యాలు ఎంతో తిరుగుబాటు స్వభావంతో నిండి ఉంటాయి అనే విషయాన్ని గమనించవచ్చు. మానవ హృదయం లోని చెడుతనము తుడిచివేయడానికి దేవునికి రక్షకుని పంపించడం ఒకటే మార్గం.

ప్రభువైన యేసుని మనము రక్షకునిగా అంగీకరించినప్పుడు, ఆయన మన హృదయలలో ఉండి పాపము చేయకుండా మనలను ఆపగలడు .

మనము ఈ సత్యాలను ధ్యానించి విశ్వసించి పిల్లలకు బోధించినప్పుడు వారి హృదయాలను దేవుడు తప్పక మారుస్తా-డు. దేవుడు యెహోషువ తో- నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము దిగులు పడకుము జడియకుము నీవు నడుచు మార్గమంతటిలో నీ ప్రభువు నీకు తోడై యుండును అని ధైర్యపరిచాడు యెహోషువ 1:9.

# అధ్యాయము 2:   సమూయేలును దేవుడు పిలుచుట

1 సమూయేలు 2,3 అధ్యాయాలు

**ఉద్దేశము**: దేవుడు మాట్లాడుతున్నప్పుడు శ్రద్ధగా వినటం చాలా ముఖ్యము అని బోధించుట.

**ముఖ్యాంశము**: మీరు ఎప్పుడైనా హాస్టల్ లో ఉండి చదువుకున్నారా? చాలామంది మంచి చదువుల కోసం తల్లిదం-డ్రులకు దూరంగా హాస్టల్ లో ఉండి చదువుకుంటారు. అక్కడే ఉండి చదువుకుంటూ సెలవులు వచ్చినప్పుడు ఇంటికి వెళ్తుంటారు. కాని చాలా మంది పిల్లలకు తల్లిదండ్రులకు దూరంగా హాస్టల్ లో ఉండి చదవడం ఇష్టం ఉండదు. గతవారం సమూయేలు గురించి చూసాము . అతడు బాలుడుగా ఉన్నప్పుడే షిలోహులో ఉన్న దేవుని మందిరములో పరిచర్య చేయుటకు వెళ్లాడు. అతని తల్లిదండ్రులు సంవత్సరమునకు ఒకసారి వెళ్లి సమూయేలును చూసేవారు.

**గతవారము**: సమూయేలు తల్లి హన్నా ఎందుకు దుఃఖంతో ఉండేది? హన్నాకు పిల్లలు లేనందున ఆమె సవతి అయిన పెనిన్నా ఎగతాళి చేస్తూ కోపము పుట్టించేది. ప్రతి సంవత్సరము కుటుంబంతో కలిసి ఎల్కానా షిలోహు లోని దేవుని మందిరమునకు వెళ్లే సమయంలో పెనిన్నా ఇంకా ఎక్కువగా హన్నాను విసిగిస్తుండేది. ఒకసారి హన్నా దేవుని సన్నిధి-లో ఎంతో దుఃఖముతో కుమారుని అనుగ్రహించమని ప్రార్థించింది. ఆ కుమారుని దేవుని ఆలయంలో పరిచర్య కోసం ప్రతిష్టిస్తాను అన్నీ దేవునికి మ్రొక్కుబడి చేసుకుంది. దేవుడు హన్నా ప్రార్థన ఆలకించి కుమారుని అనుగ్రహించాడు. సమూయేలు బాలుడిగా ఉండగానే ఆలయమునకు తీసుకొని వెళ్లి యాజకుడైన ఏలీకి అప్పగించింది. హన్నాకు దేవుడు ఇంకా ఐదు మంది పిల్లలను దయ చేసాడు. హన్నా హృదయం దేవుని యెడల ఎంతో కృతజ్ఞతతో నిండిపోయింది.

**బాలుడైన సమూయేలు ఆలయములో పెరుగుట**: తల్లిదండ్రులను వదిలి పెట్టి ఆలయములో ఉండటం సమూ-యేలుకు మొదట క్రొత్తగా అనిపించి ఉండవచ్చు. తాను కన్నీటితో దేవుని సన్నిధిలో చేసిన ప్రార్థన వలన సమూయేలు జన్మించినట్లు హన్నా చెప్పి ఉండవచ్చు. హన్నా దేవునికి మ్రొక్కుబడి చేసికొని నట్లు తాను దేవుని ఆలయంలో ఉండి పరిచర్య చేయడం మంచిది అని సమూయేలు అర్థం చేసుకొని ఉండవచ్చు. అతడు సంతోషంగా ప్రభువు చెప్పిన పని చేయడానికి సిద్ధంగా ఉన్నాడు.

ఆ దినములలో ఇశ్రాయేలీయులకు ఏలీ న్యాయాధిపతిగా ఉన్నాడు. అతడు దేవుని ఆలయంలో యాజకుడిగా కూడా ఉన్నాడు. ఏలీ వయస్సు అప్పటికి 98 సంవత్సరాలు (4:15). అతడు స్థూలకాయముతో బరువుగా ఉండే వాడు. అం-తేకాక కళ్ళు కూడా సరిగా కనిపించేవి కాదు. సమూయేలు ఏలీకి ఎంతో సహాయకరంగా ఉంటూ పరిచర్య చేస్తున్నాడు. సమూయేలు ఉత్సాహంగా అటూ ఇటూ తిరుగుతూ, ఏలీ చెప్పిన పనులు చేస్తూ ఉండి ఉండవచ్చు. దేవుని ఆలయంలో దీపమును వెలిగించడం, ఉదయం ఆలయము యొక్క తలుపులు తెరవడం ఇలా ఎన్నో పనులు ఏలీ సమూయేలుకు నేర్పుతూ ఉండి ఉండవచ్చు. సమూయేలు ఖచ్చితంగా ఏలీకి ఎంతో సహాయపడి ఉంటాడు.

ఏలీ కూడా సమూయేలుకు ఎంతో ఆశీర్వాదకరముగా ఉండి ఉంటాడు. దేవుని వాక్యమును ఏలీ సమూయేలుకు నేర్పించి ఉంటాడు. అబ్రాహాము,ఇస్సాకు,యాకోబు,యోసేపు,మోషే,యెహోషువ ఇలా గొప్ప విశ్వాసులను గురించి చెప్పి ఉండవచ్చు. దేవుడు వారికి ఇచ్చిన వాగ్దానాలను, వారి యెడల చేసిన గొప్ప కార్యాలను సమూయేలు ఎంతో శ్రద్ధగా విని, తాను కూడా దేవునికి సంతోషాన్ని కలిగించే విధంగా జీవించాలి అని నేర్చుకుని ఉంటాడు.

దేవుని ఆలయము ఆ సమయములో ఒక గుడారము వలె ఉండేది. దానిని ప్రత్యక్షపు గుడారము అని పిలిచేవారు. అందులో బంగారుతో చేయబడిన నిబంధన మందసము ఉండేది. ఇశ్రాయేలీయులు అరణ్యములో ఉన్నప్పుడు దీనిని తయారు చేశారు. వారు ప్రయాణం చేస్తున్నప్పుడు ప్రత్యక్షపు గుడారమును చుట్టి యాజకులు దానిని మోసేవారు. యొ-ర్దాను నదిని దాటినప్పుడు కూడా యాజకులు నిబంధన మందసమును మోసినట్లు బైబిల్ లో వ్రాయబడింది. తరువాత షిలోహులో వారు ఆ ప్రత్యక్షపు గుడారమును ఉంచారు. ఇశ్రాయేలీయులు అందరూ ప్రతి సంవత్సరము షిలోహులో నున్న ప్రత్యక్షపు గుడారమునకు వచ్చి దేవుని ఆరాధించి వెళ్ళేవారు.

**ఏలీ కుమారుల చెడుతనము**: ఏలీ కుటుంబములోని దుఃఖకరమైన విషయము గురించి మనము తెలుసుకోవాలి.

ఏలీ ప్రధానయాజకుడు గా ఉన్నప్పటికి ఆయన కుమారులు హోఫ్నీ ఫీనెహాసులు చాలా చెడ్డవారుగా జీవించేవారు. వారు ఆలయంలో పరిచర్య చేస్తున్నప్పటికి వారి చెడుతనము ఎంతో భయంకరమైనదిగా ఉండేది. వారు ఇశ్రాయేలీయులు ప్రభువుకు అర్పించు అర్పణలలో మంచి వాటిని తీసుకునేవారు. అంటే దేవుని అర్పణలను వారు దొంగతనం చేసే వారుగా అనుకోవచ్చు. ప్రజల నుండి వీలైనంత ఎక్కువగా బలవంతము చేసి తీసుకునేవారు. అంటే దేవుని ఆజ్ఞలను కట్టడలను అన్నింటిని అతిక్రమించే వారు. వారిని చూచి ఏలీ దేవుడు మిమ్మును తప్పక శిక్షిస్తాడు అని హెచ్చరించాడు. వారు తమ తండ్రి మాటలు వినకుండా తమ చెడు మార్గములలోనే నడువసాగారు. ఏలీ తన కుమారులను దేవుని ఆలయము నుండి బయటకు పంపి వేయవలసింది కానీ అలా చేయలేక పోయాడు.

ఒక దినము ప్రభువు నీవు నీ కుమారులను సరిదిద్దకుండా వారిని నా కంటె గొప్ప చేయుచున్నావు అని ఏలీపై కోపగించాడు. ఏలీని, అతని కుమారులను శిక్షించి వారిని యాజకులుగా ఉండకుండా తీసి వేస్తాను అని దేవుడు హెచ్చరించాడు. అంతేకాక వారి స్థానంలో ఒక నమ్మకమైన యాజకుని నియమిస్తాను అని చెప్పాడు.

**దేవుడు సమూయేలును పిలుచుట**: ఒక రోజు రాత్రి సమూయేలు నిద్రిస్తున్న సమయంలో ప్రభువు సమూయేలు తో మాట్లాడాడు. అది అర్ధరాత్రి సమయము దాటి ఉండవచ్చు. ఆలయములోని దీపం ఆరిపోయే సమయమందు దేవుడు మాట్లాడాడు. ప్రభువు సమూయేలును పిలువగా సమూయేలు - "చిత్తమండి నేనున్నాను అని చెప్పి ఏలీ దగ్గరకు వెళ్ళాడు. ఏలీకి కన్నులు కనపడనందు వలన సమూయేలు అతనికి సహాయ పడుతూ ఉండేవాడు. రాత్రి సమయంలో సమూయేలు నిద్ర పోతున్నట్లు నటించి ఉండవచ్చు కాని అతడు దేవుని పరిచర్య చేయడానికి ఎంతగానో ఇష్టపడేవాడు. సమూయేలు వెళ్ళినప్పుడు ఏలీ - "నేను పిలువలేదు పోయి పండుకొమ్ము" అని చెప్పాడు.

రెండవసారి కూడా దేవుడు సమూయేలును పిలువగా సమూయేలు మరలా ఏలీ దగ్గరకు వెళ్ళాడు. తిరిగి వెళ్ళి పడుకోమని ఏలీ చెప్పాడు. మూడవసారి ప్రభువు సమూయేలును పిలిచినప్పుడు సమూయేలు మరలా ఏలి దగ్గరకు వెళ్ళాడు. అప్పుడు ఏలీ ప్రభువు సమూయేలును పిలుస్తున్నట్లు గ్రహించాడు. ఏలీ సమూయేలుతో - "నీవు పోయి పండుకొమ్ము. ఎవరైనా నిన్ను పిలిచిన యెడల- "ప్రభువా నీ దాసుడు ఆలకించు చున్నాడు ఆజ్ఞ ఇమ్ము" అని చెప్పమన్నాడు. సమూయేలు పోయి తన స్థలమందు పడుకున్నాడు. సమూయేలు తిరిగి ఆ స్వరం కొరకు ఎదురు చూస్తూ ఉండి ఉండవచ్చు. పరిశుద్ధమైన దేవుని స్వరము వినడానికి, భయముతో, శ్రద్ధతో ఎదురు చూస్తున్నాడు.

**దేవుడు జరుగబోవు సంగతులను సమూయేలుకు తెలుపుట**: తరువాత ప్రభువు ప్రత్యక్షమై నిలిచి ముందు మాదిరిగానే - "సమూయేలూ సమూయేలూ అని పిలువగా సమూయేలు - "నీ దాసుడు ఆలకించు చున్నాడు ఆజ్ఞ ఇమ్ము " అని చెప్పాడు. సమూయేలు ప్రభువు పలుకుతున్న ప్రతి మాటను శ్రద్ధగా వినసాగాడు. దేవుడు ఒక బాధాకరమైన విషయాన్ని సమూయేలుకు చెప్పసాగాడు. ప్రభువు సమూయేలుతో - "తన కుమారులు తమ్మును తాము శాపగ్రస్తులు గా చేసుకొనుచున్నారని తానెరిగియు వారిని అడ్డగించలేదు గనుక అతని ఇంటికి నిత్యమైన శిక్ష విధింతునని నేను అతనికి తెలియజేయుచున్నాను. కాబట్టి ఏలీ ఇంటివారి దోషమునకు బలి చేతనైనను నైవేద్యము చేతనైనను ఎన్నటికిని ప్రాయశ్చిత్తము చేయబడదని నేను ప్రమాణ పూర్వకముగా ఆజ్ఞాపించితిని" అని చెప్పాడు. సమూయేలు ఉదయమే లేచి దేవుని మందిరపు తలుపులు తీశాడు కాని తనకు కలిగిన దర్శనము గురించి ఏలీతో చెప్పడానికి భయపడ్డాడు.

ఏలీ సమూయేలు ను పిలిచి - "నీతో ప్రభువు ఏమి సెలవిచ్చెనో మరుగు చేయక దయచేసి నాతో చెప్పుము. ఆయన నీకు సెలవిచ్చిన సంగతులలో ఏదైనా నీవు మరుగు చేసిన యెడల అంతకంటె అధికమైన కీడు ఆయన నీకు కలుగజేయును గాక" అని చెప్పాడు. అప్పుడు సమూయేలు దేవుడు తనకు తెలియజేసిన సంగతులు అన్నింటిని ఏలీకి చెప్పాడు. తన కుమారుల చెడుతనము దేవునికి కోపము కలిగించింది అని ఏలీ గ్రహించాడు. ఏలీ అన్నింటిని వినిన తరువాత - "సెలవిచ్చిన వాడు ప్రభువు తన దృష్టికి అనుకూలమైన దానిని ఆయన చేయును గాక" అన్నాడు.

**దేవుని మందసము**: ఆ సమయములో ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయులతో యుద్ధము చేస్తూ ఆ యుద్ధములో ఓడిపోసాగారు. అప్పుడు ఇశ్రాయేలీయులు షిలోహులోని దేవుని నిబంధన మందసము తీసుకుని తమ మధ్యలో ఉంచుకోవాలి అని నిర్ణయించుకున్నారు. అలా చేస్తే యుద్ధములో తమకు విజయము కలుగుతుంది అని అనుకున్నారు. మందసము వలన తమకు అదృష్టం కలుగుతుంది అని వారి నమ్మకం. వారు సహాయము కొరకు దేవునికి ప్రార్థన చేయుటకు బదులు మందసము వలన విజయం దొరుకుతుంది అని ఆశ పడసాగారు. ఏలీ వారి ఆలోచనను ఆపి

వేయడానికి బదులుగా తనకు కుమారులైన హొఫ్నీ, ఫీనెహాసులతో మందసమును యుద్ధభూమికి పంపించారు.

నిబంధన మందసము అక్కడకు రాగానే ఇశ్రాయేలీయులు పెద్ద కేకలు వేయసాగారు కాని ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయుల చేతిలో ఓడిపోయారు. ఇశ్రాయేలీయులు తమ దేవునికి దూరమై నందున ఆయన వారికి విజయము కలుగ చేయలేదు. ఫిలిష్తీయులు ఏలీ ఇద్దరు కుమారులను ఒక్క రోజే చంపివేసి మందసమును పట్టుకున్నారు.

ఏలీ యుద్ధము గురించి మందసము గురించి దుఃఖిస్తూ ఆసనము మీద కూర్చుండి ఎదురుచూస్తుండగా ఒక వ్యక్తి యుద్ధభూమి నుండి తప్పించుకొని ఏలీ దగ్గరకు వచ్చాడు. అతడు వచ్చి - "ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయుల ముందర నిలువలేక పారిపోయిరి. జనులలో అనేకులు హతులైరి హొఫ్నీ, ఫీనెహాసు అను నీ ఇద్దరు కుమారులు మృతులైరి. మరియు దేవుని మందసము పట్టబడెను" అని ఏలీతో చెప్పాడు. దేవుని మందసము పట్టబడిన మాట వినిన వెంటనే 98 సంవత్సరముల ఏలీ పీఠము మీద నుండి వెనుకకు పడి మెడ విరిగి చనిపోయాడు.

సమూయేలును దేవుడు ప్రవక్తగా న్యాయాధిపతిగా ఏర్పరచనైయున్నాడని ఇశ్రాయేలీయులందరు గ్రహించారు. ప్రభువు సమూయేలుకు ప్రత్యక్షమై మాట్లాడుతూ ఉండేవాడు. అతడు ఇశ్రాయేలీయులకు ప్రవక్తగా న్యాయాధిపతిగా యాజకునిగా దేవుని చేత నియమించబడ్డాడు.

**సందేశము మరియు అన్వయింపు**:

సమూయేలు జీవితము నుండి ఈ రోజు మనము ఏమి నేర్చుకొనగలమో చూద్దాము.

* ప్రభువు ప్రత్యక్షము కాకముందే సమూయేలు ఆయనకు ప్రీతికరంగా జీవించటానికి ప్రయాసపడే వాడు. సమూయేలు వినయముతో, విధేయతతో సంతోషంగా ఉండేవాడు. మనము
* కూడా క్రైస్తవులముగా జీవించాలి అంటే ప్రభువుకు విధేయులై సంతోషంగా ఉండాలి. .
* ప్రభువు సమూయేలుకు ప్రత్యక్షమై తన స్వరాన్ని వినిపించాడు. ఇప్పుడు మనము దేవుని స్వరాన్ని బైబిల్ ద్వారా వినగలము. సమూయేలు బాలుడిగా ఉన్నప్పుడే ప్రభువును తెలుసుకున్నాడు. బైబిల్ లో కూడా చాలామంది యౌవనస్తులుగా, బాలురుగా ఉన్నప్పుడే ప్రభువును తెలుసుకున్నారు.ఉదా - దానియేలు ,యోసేపు, దావీదు, తిమోతి. మేము చాలా చిన్నవారము గనుక దేవుని గురించి తెలుసుకొనవలసిన అవసరము లేదు అని అనుకొన కూడదు. ప్రభువైన యేసు చిన్నపిల్లలను తన యొద్దకు రమ్మని పిలిచాడు.
* ప్రభువు తనతో మాట్లాడిన విషయాలన్నింటినీ సమూయేలు శ్రద్ధగా విన్నాడు. బైబిల్ లోని విషయాలు దేవుడు మన కోసం వ్రాయించినవి అని విశ్వసించి శ్రద్ధతో విని, విధేయత చూపాలి ప్రభువైన యేసును రక్షకునిగా అంగీకరించటం ప్రపంచంలో అన్నిటికంటే అద్భుతమైన విషయం. ముందుగా మన హృదయాలు ఎంతో మోసకరమైనవి అని మనము గుర్తించాలి. మన పాపములు క్షమించ బడి మన హృదయాలు నూతన పరచబడే వరకు దేవునికి ప్రార్థించాలి. ఆయన మన పాపములను క్షమించినప్పుడు మన హృదయాలు సంతోషంతో, సమాధానముతో నింపబడతాయి. మనము ఆయన వారసులుగా, పిల్లలుగా జీవించగలము. మనము కూడా సమూయేలు వలె ప్రభువా నీ దాసుడు ఆలకించుచున్నాడు ఆజ్ఞ ఇమ్ము అని చెప్పగలగాలి. అప్పుడు ఆయన మనతో మాట్లాడుతాడు

**కంఠతవాక్యము**: "ప్రభువా నీ దాసుడు ఆలకించుచున్నాడు ఆజ్ఞ ఇమ్ము అని చెప్పెను "(1 సమూయేలు 3:9)

# సమూయేలు విన్న పిలుపు



# సమూయేలు విన్న పిలుపు






చేతిని కత్తిరించి
సూచించిన చోట
అతికించండి

# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఏ | ఘ | ఏ | శ | ఏ | భి | ప | ఛ | భ | భి | ఆ | ప | ఛ | ప | శ | ఢ | భి | శ |
| ఘ | ఏ | భి | ఢ | ప | ఆ | ఛ | ఆ | ఋ | య | ఆ | భి | ఆ | ఢ | భి | భ | భి | య |
| ఢ | ఆ | ఢ | ఏ | త | ఏ | ఏ | ప | శ | శ | ఆ | ఋ | భ | షి | లో | హు | ఋ | భ |
| ర | ఋ | భి | ఋ | ర | ఫీ | సె | హ్ | సు | ఆ | ఢ | ర | ప్రా | య | శ్చి | త్త | ము | య |
| ఘ | ఢ | త | ఏ | ఢ | ఋ | ఢ | ఏ | ఆ | ఋ | య | ఘ | ఢ | భి | ప | య | ఆ | ర |
| భ | ఆ | త | ఋ | ప్ర | భ | శ | త | ర | ఢ | ఏ | య | శ | భి | ఆ | శ | ఛ | య |
| ర | ఋ | ర | భ | త్య | త | దో | ఛ | ఏ | ఘ | ఆ | ఘ | హ | న్నా | ప | ఘ | ఘ | భ |
| ర | శ | బ | ఢ | క్ష | శ | ష | భి | భ | శ | త | ర | ప | ఛ | ఢ | శ | ర | ప |
| ఆ | ఏ | లి | ఢ | పు | ఏ | ము | త | ఆ | ఘ | ఏ | ఘ | శ | ఋ | భి | ఘ | ఢ | భి |
| య | భ | ఛ | భ | గు | ఢ | త | య | య | య | ఏ | ర | ఛ | ప | ధూ | భి | ఛ | ఋ |
| ఏ | ఘ | ప | ఏ | డా | ఋ | భి | త | ఆ | ఢ | త | య | ఏ | భ | ప | ఛ | ప | త |
| ర | త | ఢ | ఛ | ర | త | భి | ఛ | ఏ | ఫో | దు | భి | ఋ | హా | ము | ఏ | త | య |
| ప్ర | త్య | క్ష | త | ము | భ | ఋ | ఏ | ఏ | ప | త | ఢ | ఢ | ఫ్నీ | ఋ | శ | శ | య |
| ర | భ | ఢ | ఛ | ఆ | భి | ఏ | ఎ | ల్కా | నా | ఛ | ఛ | శ | శ | ర | ఛ | ర | య |
| ఆ | ప | భి | ఏ | ఛ | ఘ | రా | ఛ | ప్ర | వ | క్త | త | ఘ | ఆ | ఆ | ఢ | భి | ర |
| శ | ప | భి | లీ | ర | భి | మా | య | ర | ఢ | ఋ | భ | త | భ | ఛ | శ | శ | ఆ |
| ఛ | ఆ | ఢ | త | భ | త | ఆ | త | ఘ | య | శ | ఋ | య | ఘ | ఛ | ఏ | ఘ | భి |
| య | ఛ | ఢ | ఢ | ఆ | ఘ | ఛ | ఆ | ఛ | ఋ | ప | య | ప | ర | ఆ | ర | భ | ఢ |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. హన్నా
2. ఎల్కానా
3. రామా
4. ఏలీ
5. ఏఫోదు
6. ప్రత్యక్షపుగుడారము
7. షిలోహు
8. హొఫ్నీ
9. బలి
10. ధూపము
11. దోషము
12. ప్రాయశ్చిత్తము
13. ప్రవక్త
14. ప్రత్యక్షత